# గమ్యం(?)

ఏదో స్టేషన్
ఆగింది రైలు.
ఇరువైపులా
ఎరుపు దీపాలు.

చలిగాలిలో-
కంకర రాళ్ళ మీద
వంకర కాళ్ళతో
పరిగెత్తే కుక్క.

నిదురమత్తు వదలని
వనిత కురులలో
ఇరుక్కున్న చీకటి.

పలుచని నీలితెర
వాలు కొండల్లో
మాయమయే తార.

సంకేతం అందినట్టే వుంది!

నిట్టూర్పు పొగ వదిలి-

పట్టాలపై కదిలింది

రైలు.

05.09.93